

# మన బడి

## మాస పత్రిక

సంపుటి: 1 సంచిక: 7 జూన్ - 2025 పేజీలు: 24







# షైనింగ్ స్టార్స్

## ఏపీ బ్రాండ్ అంబాసిడర్స్




## విద్యార్థి మిత్ర కిట్.. సూపర్ హిట్

INTERNATIONAL DAY OF

# yoga





# విద్యా యోగ











# మన బడి మాస పత్రిక



సంపుటి: 1 సంచిక: 7 జూన్ – 2025 పేజీలు: 24

## నూతన విద్యా వసంతానికి స్వాగతం

విజయాలు చూసినప్పుడు, అవి సాధించడానికి పడిన కష్టమంతా మరిచిపోతాం. మరిన్ని విజయాలు సాధించాలనే సరికొత్త స్ఫూర్తి పొందుతాం. విద్యా నవవసంతం గొప్పగా ఆరంభించాం. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల విద్యార్థులు అత్యద్భుతమైన ఫలితాలు సాధించారు. ప్రభుత్వం, విద్యాశాఖ గౌరవాన్ని ఇనుమడింపజేశారు. మన షైనింగ్ స్టార్స్.. ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్స్ అనడంలో అతిశయోక్తి లేదు. కార్పొరేటు హంగులు, హడావిడితో పోటీపడి మన విద్యార్థులు పరీక్షల్లో మెరిశారు. అత్యద్భుతమైన మార్కులు సాధించారు. దీని వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, మన మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ గారికి లక్ష్యాన్ని నిర్దేశిస్తూ చెప్పిన కొటేషన్ ఉంది .. అదే

*"dare to dream strive to achieve"*

ధైర్యంగా కలలు కనడమే కాదు..అవి ఏడాదిలో సాకారం అయ్యేలా విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణల ఫలాలే ఈ అత్యుత్తమ ఫలితాలు. మార్పులు, మెరుగైన మార్కుల సాధనతోపాటు విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి దోహదపడ్డాయి.

బడి గంట మోగేసరికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పిల్లలకు అందాయి. స్ఫూర్తి నింపే పేరుతోనూ, ఆకర్షణీయమైన రంగులతోనూ, తిరుగులేని నాణ్యతతో యూనిఫాం, బ్యాగు, బెల్టు,షూ, సాక్సు, పుస్తకాలు, డిక్షనరీలు పిల్లలకు సక్రమంగా పంపిణీ చేయగలిగాం.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజనంలో సన్నబియ్యం వాడటం ద్వారా పిల్లలకు మంచి ఆహారం అందిస్తున్నాం. విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం కోసం కౌన్సిలర్లను నియమించాం. నైతిక విలువలు, రాజ్యాంగం గొప్పతనం, లింగ సమానత్వాన్ని బోధించే సరికొత్త పాఠ్యాంశాలను ఆటపాటలతో బోధించేందుకు పాఠశాలలు విద్యార్థులకు ఘన స్వాగతం పలికాయి.

– బి.శ్రీనివాసరావు, IAS
ఎడిటర్ & రాష్ట్ర పథక సంచాలకులు
సమగ్ర శిక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం


**గౌరవ సలహాదారులు**

**కోన శశిధర్,** ఐ.ఎ.ఎస్.,
సెక్రటరీ, పాఠశాల విద్యాశాఖ

**విజయరామరాజు.వి,** ఐ.ఎ.ఎస్.,
డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ

**డా. కృతికా శుక్లా,** ఐ.ఎ.ఎస్.,
డైరెక్టర్, ఇంటర్మీడియెట్ విద్య

**ఎడిటర్**

**బి.శ్రీనివాసరావు,** ఐ.ఎ.ఎస్.,
స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్, సమగ్ర శిక్షా

**సలహాసభ్యులు**

**వి.ఎన్.మస్తానయ్య,** డైరెక్టర్, SIEMAT
**ఎం.ఆర్.ప్రసన్నకుమార్,** ASPD -1
**డి.దేవానందరెడ్డి,** సెక్రటరీ, KGBV
**డి.మధుసూదనరావు,** డైరెక్టర్, AP Text Books Press
**కె.నాగేశ్వరరావు,** అడిషనల్ డైరెక్టర్, SAMO
**కె.రవీంద్రనాథ్ రెడ్డి,** ASPD -2
**వి.మనోహర్ నాయక్,** CMO
**కె.జీవనజ్యోతి,** సూపరింటెండెంట్, CMO

**వర్కింగ్ ఎడిటర్**

**చల్ల మధుసూదనరావు,** మీడియా కన్సల్టెంట్

**సబ్ ఎడిటర్**

**గణేశ్ బెహరా,** PRO

**ఎడిటోరియల్ కమిటీ**

**డా. ఎస్.వి. లక్ష్మణరావు,** టీఎస్‌జీ (సీఎంవో)
**పైడి.వెంకట రమణ,** సీనియర్ ప్రోగ్రామర్
**డా. కె.శారద,** శామో ఫ్యాకల్టీ
**డా. ఎ.సుహాసిని,** సీమ్యాట్ ఫ్యాకల్టీ
**డా. వి.సతీష్ రెడ్డి,** సీమ్యాట్ ఫ్యాకల్టీ
**డా. ఎస్.ప్రసాద్ రావు,** సీమ్యాట్ ఫ్యాకల్టీ
**జి. మహేశ్వర రెడ్డి,** సీమ్యాట్ ఫ్యాకల్టీ
**డా. టి.ఇస్మాయిల్,** దీక్ష కో ఆర్డినేటర్
**డా. కె.పెంచలయ్య,** టీఎస్‌జీ (ఆర్టీఈ)
**డా. వై.నరసింహం,** టీఎస్‌జీ(ఐఈ)
**పి.వెంకటేశ్వరరావు,** టీఎస్‌జీ (ప్లానింగ్)
**పి.గీత,** టీఎస్‌జీ(ఓఎస్‌సీ)

**డిజైనింగ్**

గిరిధర్ అరసవల్లి

**చిత్రకారులు**

మల్లిక్



Published by the **State Project Director**, Samagra Shiksha, Andhra Pradesh.
K.B.C ZillaParishad High School (Boys) Premises, High School Road, Patamata, Vijayawada - 520 010. A.P.
For mail: manabadimagazine@gmail.com
Present : **B.Srinivasa Rao,** I.A.S., Printed at **M/s. Lakshmi Vignesh Printers,** Guntur
ఆన్ లైన్ మ్యాగజైన్ కోసం: https://schooledu.ap.gov.in/samagrashiksha/ మరియు cse.ap.gov.in


# పాఠశాలల సంసిద్ధత.. మన బాధ్యత

పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. పాఠశాలలకు కొత్త విద్యార్థులు వస్తున్నారు. పాఠశాలల్లో చాలా మంది విద్యార్థులు ఇదివరకే ఉన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యా ప్రణాళిక అమలును విద్యా సంవత్సరం ప్రారంభంలో క్రమపద్ధతిలో మొదలు పెట్టి విద్యా సంవత్సరం చివరి నాటికి సంపూర్ణంగా పూర్తి చేయాలి.

వేసవి సెలవుల కారణంగా పాఠశాలలు రెండు నెలల నుంచీ మూతపడి వున్నాయి. ముందుగా పాఠశాల, తరగతి గదులు, బ్లాక్ బోర్డులు, బాత్రూమ్‌లు, ఆవరణను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలి.

చాలా పాఠశాలలలో విద్యుత్ పనులు పెండింగ్లో ఉన్నాయి. విద్యార్థులు క్లాసులకు వస్తున్న సమయంలో ప్రతి పాఠశాలలో ఫేన్లు, లైట్లు సరిగా పనిచేస్తున్నాయో లేదో చూసుకోవాలి. వైరింగ్, ఇతరత్రా విద్యుత్ మరమ్మతులు చేపట్టాలి. వచ్చేది వర్షాకాలం కావడంతో షార్ట్ సర్క్యూట్, గోడలు నాని ఉండడం వంటి వాటితో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండొచ్చు. ఒకసారి, విద్యుత్ పనులను మనం జాగ్రత్తగా చూసుకోవాలి. పిల్లలు పాఠశాల ఆవరణలో తిరుగాడే ప్రదేశాలలో గుంతలు, వాటర్ ట్యాంకులు ప్రమాదకరంగా ఉంటే వెంటనే వాటిని మూసే ఏర్పాట్లు చేసుకోవాలి.

పాఠశాలల్లో నోటీసు బోర్డులు అప్ టు డేట్ గా ఉంచాలి. తయారు అయిన టైమ్‌టేబుల్‌ను ప్రదర్శించాలి. అవసరమైన అడ్మిషన్ల నివేదికలను తనిఖీ చేయాలి . అవి ప్రదర్శించబడ్డాయని నిర్ధారించుకోవాలి. పిల్లలు రెండు నెలల పాటు పాఠశాలకు, పాఠాలకు దూరమైనందుకు వారిని పాఠశాల పర్యావరణానికి నెమ్మదిగా అలవాటు పడేలా చేయాలి. పాఠశాల అంటే భయపడకుండా, ఉపాధ్యాయులు పిల్లలను ఆత్మీయంగా స్వాగతించాలి. వారితో సరదాగా వ్యవహరిస్తూ విషయాలను చెప్పాలి. పిల్లలకు మంచి ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించాలి. అదేవిధంగా, పిల్లల కార్యకలాపాలను జాగ్రత్తగా గమనించాలి. క్లాస్ మేట్స్‌తో కలిసి మెలిసి ఉండేలా ప్రోత్సహించాలి. ఆరంభ రోజుల్లో పాటలు, కథలు, ఆటలు వంటి కార్యకలాపాలతో తరగతి గదులకు పిల్లలను అలవాటు చేయాలి. అదేవిధంగా, పిల్లల కోసం రూపొందించిన ఒక బ్రిడ్జి





www.tlm4all.com

కోర్సును మనం వారికి వీలైనంత త్వరగా ఇవ్వాలి. వారు పాఠశాల పర్యావరణానికి భయపడకుండా చూసుకోవాలి. మనం వారికి ప్రాథమిక నైపుణ్యాలు, మూల్యాంకనాలను కూడా ఇవ్వాలి.

మనం గెలవాలి మరియు మనం చదువుకోవాలి అనే భావన పిల్లల్లో కలగజేయాలి. పిల్లలను ఒంటరిగా ఉంచి చదివించలేము. వారు సమూహంగా ఉంటే గ్రూప్ మైండ్, గ్రూప్ యాక్టివిటీ వారిలో పోటీతత్వాన్ని పెంచుతుంది. క్విజ్ ఇతరత్రా పోటీల ద్వారా పాఠాలు, విద్యా సంబంధిత విషయాలను విద్యార్థులు చదువుతుంటే, పిల్లలలో ఆనందం మరియు క్రియాశీలత ఉంటుంది. మనం అలా సిద్ధం చేయాలి.





సంబంధిత పాఠశాలల విద్యా ప్రణాళికను ప్రధానోపాధ్యాయులు తయారు చేసుకోవాలి. తయారు చేసుకున్న ప్రణాళికను సక్రమంగా అమలు జరిగినప్పుడే మనం సంపూర్ణ ఫలితాలు పొందగలుగుతాం.

– ***కె. రవీంద్రనాథ్ రెడ్డి,*** *ఏఎస్పీడి 2, సమగ్ర శిక్షా*










www.tlm4all.com



# కస్తూరిలో వెలుగు దీపం


## 'స్టూడెంట్ టీచర్' బండారు ప్రవల్లిక రికార్డులు

## 175 ఆన్ లైన్ కోర్సులు చేసిన ఘనత

నిరుపేద కుటుంబంలో పుట్టింది. కూలి పనులు చేసే తల్లిదండ్రులు అమ్మాయిని అల్లారుముద్దుగా పెంచుకున్నారు. ఆరవ తరగతి వరకూ ఇంగ్లీషు మీడియం చదివించారు. ఆడుతూ, పాడుతూ అందమైన బాల్యాన్ని ఆస్వాదిస్తున్న అమ్మాయి జీవితం చుట్టూ చీకట్లు ముసురుకోనారంభించాయి. తండ్రి అకాలమరణం చదువుని అగమ్యగోచరం చేసింది. కారుచీకట్లో కస్తూరిలో వెలిగిన కాంతిపుంజమై మెరిసింది ప్రవల్లిక.

విశాఖపట్నం జిల్లాలోని భీమునిపట్నం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV)లో చదువుతున్న బండారు ప్రవల్లిక 175 కోర్సులు పూర్తి చేసి రికార్డు సృష్టించింది. చదువులోనూ, ఆట-పాటల్లోనూ, కళా రంగంలోనూ బహుముఖ ప్రతిభను ప్రదర్శిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.

బండారు దాలినాయుడు, పాప కు ప్రవల్లిక ఏకైక సంతానం. వ్యవసాయం, రోజువారీ కూలిపని, జీవనాధారంగా తమ కూతురిని ఇంగ్లీష్ మీడియం లో 6 వ తరగతి వరకు చదివించారు. ఆ తరువాత కేజీబీవీ పాఠశాల విద్య నాణ్యత గురించి తెలిసి 2021 లో భీమునిపట్నం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 7వ తరగతి లో చేర్పించారు.



2021లో తండ్రిని కోల్పోయిన ప్రవల్లికకి చదువే చీకటి గదిలో వెలుగు తెచ్చిన దీపంలా మారింది. తను ఎంచుకున్న మార్గం మాత్రం ప్రత్యేకమైనది. గుర్తింపు సాధించాలనే సంకల్పంతో ముందుకు వెళ్ళింది.

గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన ప్రవల్లికకి చదువు అంటే ఆసక్తి, క్రీడలు అంటే ఇష్టం. తరగతి గదిలో పాఠాలు నేర్చుకునేది. ఆ గది దాటి ప్లే గ్రౌండ్ లో క్రీడల్లో చురుగ్గా పాల్గొనేది..

### బండారు ప్రవల్లిక.. బహుముఖ ప్రతిభ

విద్యాభ్యాసంతో పాటు పాఠ్యేతర కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేది ప్రవల్లిక. వార్త పత్రికలు, పుస్తకాలు చదవడం, క్రీడలు ఆడటం, కెమెరా ముందుకు వచ్చి మాట్లాడటం, వీడియోలు చేయడం అంటే ఎంతగానో ఇష్టం. ఖాళీ సమయం దొరికితే ఉపాధ్యాయుల దగ్గరకు వెళ్లి కొత్త విషయాలను నేర్చుకుంటుంది.

తెలుగు పుస్తకాలు చదవడంతో పాటు ఇంగ్లీష్లో ఫ్లుయెంట్ గా మాట్లాడటం ప్రవల్లికకి కొట్టిన పిండి. మానసిక సామర్థ్యం గణితం (Mental Ability Maths)లో అయితే వేగవంతంగా సాల్వ్ చేస్తుంది. ఇంగ్లీషులోని E-Plus క్లబ్ కార్యకలాపాలలో ముందుంటుంది. తనకు తెలిసిన విషయాలను, తన అనుభవాలు జూనియర్ విద్యార్థులకు చెప్తూ ఉంటుంది. ఆల్ ఇన్ వన్ గా దూసుకువెళ్తున్న ప్రవల్లికను "స్టూడెంట్ టీచర్ అని" ఆ పాఠశాల ఉపాధ్యాయులు పిలుస్తూ ఉంటారు.

### ఆన్ లైన్ కోర్సుల్లో టాప్

చిన్నప్పటినుండే సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలనే ధృడ సంకల్పంతోనే ఇన్ఫోసిస్ లో ఆన్ లైన్ కోర్సులు చేయడం మొదలుపెట్టింది. అలా 175 ఆన్లైన్ కోర్సులు మొట్టమొదటి సారి పూర్తి చేసి అరుదైన గుర్తింపు సాధించింది బండారు ప్రవల్లిక. అందులో టైం మేనేజ్మెంట్, ఎలక్ట్రానిక్స్, హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్, డ్రోన్,రోబోటిక్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ డేటాబేస్ లో 175 కోర్సులు పూర్తిచేసి సర్టిఫికెట్లు పొందింది.

### ప్రవల్లిక సాధించిన విజయాలు ఇలా :

**విజ్ఞానంలో:** రఘు ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించిన చంద్రయాన్-3 పై ISRO వీక్ పోటీలో క్విజ్ &డ్రాయింగ్ లో పాల్గొని తనదైన శైలిలో ఆకట్టుకుంది.

సైన్స్ డే లో జరిగిన పజిల్ ఫేమ్ లో ప్రథమ బహుమతి గెలుచుకుంది.

**జర్నలిజంలో:**

1. జర్నలిజం & న్యూస్ రిపోర్టింగ్, చదువుకు సంబంధించి డిజిటల్ వీడియోల ద్వారా ప్రవల్లిక కనబరిచిన ప్రతిభకు గాను బహుమతి అందుకున్నారు.



www.tlm4all.com

2. వార్త నివేదిక లో ప్రత్యేక నైపుణ్య ప్రదర్శన చంద్రయాన్ –3 ప్రత్యక్ష ప్రసారకార్యక్రమం లో ఇంటర్వ్యూ ఇచ్చిన మొదటి విద్యార్థి "ప్రవల్లిక"

3. చంద్రయాన్ –3 ప్రయోగం, లాండింగ్ గురించి, ఆసియా క్రీడలు 2023, ఆదిత్య L–1 గురించి ప్రత్యేక వార్త నివేదిక ఇచ్చింది.

### క్రీడల్లో:

1. అత్యా– పాత్యా రాష్ట్ర స్థాయి పోటీల్లో తన టీమ్ తో కలిసి 3వ స్థానంలో నిలిచింది.

2. అనంతపురం రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్, క్రికెట్ పోటీల్లో తన జట్టు సభ్యులతో కలిసి మొదటి బహుమతి గెలుచుకుంది.

3. జమ్మూ కాశ్మీర్ జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ లో పాల్గొంది.

4. ఒంగోలు జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ లో 3వ బహుమతి గెలుచుకుంది .

### సాంస్కృతిక కార్యక్రమాలలో :

1. డైట్ భీమునిపట్నంలో జరిగిన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా స్కిట్ ను ప్రదర్శించింది.

2. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జానపద నృత్య ప్రదర్శన చేసింది.

3. ఎకో వైజాగ్ లైవ్ ప్రోగ్రామ్ లో ఉత్తమ ఉపన్యాసం ఇచ్చింది.

విద్య, పాఠ్యేతర సహ కార్యక్రమాలు, జర్నలిజం, క్రీడలు, సాంస్కృతిక




కార్యక్రమాలు, ఇలా అన్ని రంగాల్లో తనదైన శైలిలో దూసుకుపోతున్న బండారు ప్రవల్లిక ను డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ప్లాట్ ఫామ్ ఇంటర్వ్యూ చేసింది.

**– ఎస్.మాధురి,**
*జీసీడీవో, కేజీబీవీ, సమగ్ర శిక్షా*

---

## కార్టూ 'నిజం'




**సి శ్రీధర్ కుమార్**
గుంటూరు, 8985052188



www.tlm4all.com

## భారతదేశ విద్యా ముఖచిత్రాన్ని మార్చే

# నూతన జాతీయ విద్యా విధానం 2020



***"నిజమైన విద్య అంటే మీ ఆలోచనలను, మనసును సరైన దిశ వైపు తీసుకెళ్లేది"***

అన్న స్వామి వివేకానందుల వారి మాటలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉంది. ఎందుకంటే మన నూతన జాతీయ విద్యా విధానం 2020 విద్యా వ్యవస్థను సరైన దిశలో నడిపించడానికి విద్యా వ్యవస్థను ప్రక్షాళన గావిస్తూ ముందుకు నడిపిస్తోంది.

ఒకవైపు 21 వ శతాబ్దము ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(AI), యంత్ర అభ్యసనం (ML) కోడింగ్ టెక్నాలజీ అంటూ కొంగ్రొత్త మార్పులతో దూసుకుపోతుంది. మరొక వైపు సామాజిక కోణంలో ఆలోచిస్తే ఎన్నో విలువలను కోల్పో తున్నామంటూ వేల గొంతు కల శబ్దాలను వింటున్నాం. ఇలాంటి తరుణంలో అటు సామాజిక విలువలకు ఇటు సాంకేతికత రెండిటికీ ప్రాధాన్యత ఇస్తూ మన ముందుకు వచ్చినదే నూతన జాతీయ విద్యా విధానం 20-20.

### గత విద్యా విధానాలు ఏమి సూచించాయి

ఆంగ్లేయుల పాలన కాలం నుండి ప్రముఖంగా వినిపించిన హంటర్ కమిషన్ మొదలు లార్డ్ కర్జన్ కాలంలో 1902 లో విదేశాంగశాఖ నుండి ప్రత్యేక విభాగంగా అడుగులు వేసిన మన విద్యాశాఖ 1964లో దౌలత్ సింగ్ కొటారి గారు సూచించిన విధానం ప్రకారం మొట్టమొదటిసారిగా 1968లో జాతీయ విద్యా విధానాన్ని ప్రకటించుకోవడం జరిగింది. అప్పటినుంచి ఎత్తు పల్లాలను అధిగమిస్తూ ముందుకు వెళ్తూ వచ్చింది.

కోవిడ్ సంక్షోభం తరువాత ప్రపంచంలోనే మన దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలనే దూరదృష్టితో నూతన జాతీయ విద్యా విధానము 20 20 రూపకల్పన జరిగింది. గత విధానాలు ప్రధానంగా అందుబాటులో ఉన్న సమాన అవకాశాల కల్పన అమలుపై దృష్టి సారించాయి. అందుకు భిన్నంగా అభివృద్ధి చైతన్యానికి మూలం ఎక్కడ ఉందో, అలాగే వాటిని ఏ విధంగా పరీక్షించాలో తెలిపే ఒక నూతన రోడ్డు మ్యాప్ 20 20 సూచించింది. కొటారి గారు చూపించిన విధానంలో ఒకటవ తరగతి నుంచి విద్యా విధానం మొదలవుతుంది. అంటే ఆరు సంవత్సరాల వయసులో ప్రారంభమవుతుంది . కానీ నూతన విద్యా విధానము మూడవ సంవత్సరంతోనే మొదలు అవుతుంది. ఇంటి నిర్మాణంలో పిల్లర్ కు ఎంత ముఖ్యమో,దేశ నిర్మాణంలో నూతన విద్యావిధానం అంతే ముఖ్యం.ఇందులో అత్యంత ప్రధానంగా మూడు సంవత్సరాల పిల్లలకు కూడా చేర్చి ఈసిసిఈ [ECCE]పూర్వ బాల్య సంరక్షణ మరియు విద్య ద్వారా ఒక బలమైన పునాదిని వేయాలి అని మన జాతీయ విద్యా విధానం భావించింది .అందుకు గల కారణం ఆ పిల్లల మెదడు అభివృద్ధిలో 85% పైన 6 సంవత్సరంలో జరుగుతుంది కాబట్టి, గుణాత్మక విద్యను అందించడానికి ఇది సరైన సమయం అని భావించి దీనివల్ల ఒకటవ తరగతిలో ప్రవేశించే నాటికి విద్యార్థులంతా పాఠశాల సంసిద్ధతను సాధించేలా వీలవుతుంది.. దీనికి కారణం కూడా లేకపోలేదు. ASER నివేదిక 2005 ఏమి చెబుతుందంటే తన మొదటి ఆవిష్కరణలోనే ఎనిమిదో తరగతి చదువుతున్న పిల్లల్లో 25 శాతం రెండవ తరగతి లోని పాఠ్యాంశాలను ఒక పేరాను కూడా చదవటం రాదని, 40% చిన్న రెండు అంకెల సంఖ్య తీసివేత కూడా రాదని, 60 శాతం మూడు అంకెల సంఖ్య ఒక అంకెతో భాగించడం కూడా రాదని తన నివేదికలో పేర్కొన్నది. 9వ తరగతి చదువుతూ కూడా స్వయంగా వారి పేర్లు,వారి ఇంటిలోని వారి పేర్లు కూడా రాయలేని వారిని కూడా మనం చూస్తూ ఉన్నాం. ఇలాంటి పరిస్థితికి అడ్డుకట్ట వేసి ఒక వినూత్న ప్రణాళికతో ముందుకు వచ్చినదే మన నూతన విద్యా విధానం.

### NEP 20 20 నిర్మాణం ఇలా...

జాతీయ విద్యా విధానం 2020 మొత్తం 4 భాగాలుగా, 29 అధ్యాయాలుగాను విభజితమై ఉంది.


దౌలత్ సింగ్ కొఠారి కమిషన్ సూచించిన 10+2 విధానాన్ని తీసుకురావడం మనం చూసాం. అందుకు భిన్నంగా, సరికొత్త ఆలోచనతో నూతన నిర్మాణాన్ని తీసుకురావడం జరిగింది. 3 సంవత్సరాల వయసు నుంచి 18 సంవత్సరాల వయస్సు విద్యార్థుల కోసం 5+3+3+4 విధానం అనే పద్ధతిలో పునర్వ్యవస్థీకరించి ఒక నూతన బోధన శాస్త్ర పాఠ్యప్రణాళికను ప్రవేశపెట్టాలని ఈ విధానం భావిస్తున్నది.

**1వ దశ:** ఇందులో మూడు సంవత్సరముల నుంచి ఆరవ సంవత్సరం వరకు పూర్వ ప్రాథమిక విద్యను కలుపుకొని ఒకటి, రెండు తరగతులు మిళితమై ఉంటాయి. దీనినే మనము 'పునాది దశ' గా భావించవచ్చు.

**2వ దశ:** ఇందులో మూడు, నాలుగు ఐదు తరగతులు మిళితమై ఉంటాయి. ఈ దశను 'తయారీ దశ' గా పిలుస్తాము.

**3వ దశ:** 6 ,7 ,8 తరగతులు ఇందులో మిళితమై ఉంటాయి. ఈ దశను 'మాధ్యమిక దశ' గా పిలుస్తాము.

**4వ దశ:** చివరగా 9, 10, 11, 12 తరగతులను ఇందులో చూస్తాము. ఈ దశలో 'సెకండరీ దశ'గా చెప్పవచ్చు.





www.tlm4all.com

## NEP 2020 యొక్క ఐదు మూల స్తంభాలు

1. **ప్రాప్యత [Access]** : కులం, మతం ,స్థానం లేదా లింగ భేదంతో సంబంధం లేకుండా అందరి పిల్లలకు పోల్చతగిన నాణ్యత గల ప్రాథమిక విద్యను అందుబాటులో ఉంచడం.
2. **ఆర్థిక స్తోమత [Affordability]**:3 నుంచి 18 సంవత్సరాల విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం
3. **జవాబుదారీతనం [Accountability]**: అందరి విద్యార్థుల ప్రాథమిక విద్యా ఫలితాలను మెరుగుపరచడానికి , అవసరమైన మెరుగుదలను సులభతరం చేయడానికి పాఠశాలలు మరియు జిల్లాలను జవాబుదారీగా ఉంచడానికి ఉపయోగించే విధానాల సమాహారం.
4. **నాణ్యత [Quality]**: నాణ్యమైన విద్యను అందరికీ అందించడం.
5. **ఈక్విటీ: [Equity]**: విద్యార్థులకు వ్యక్తిగత మద్దతు అందించడం.

## జాతీయ విద్యా విధానము 20-20 ప్రత్యేకతలు కొన్ని

1. ప్రారంభ బాల్య సంరక్షణ, విద్య అభ్యసనకు పునాది వేయడం.
2. పునాది పూర్వక అక్షర, సంఖ్యాజ్ఞానం నేర్చుకునేందుకు అత్యవసర, ఆవశ్యకత ముందస్తు అర్హతను పొందేలా చూడడం.
3. డ్రాప్ ఔట్ ను తగ్గించడం. విద్యను అన్ని స్థాయిల్లో, అందరికీ అందుబాటులోకి తీసుకురావడం.
4. కోర్సుల ఎంపికలో విద్యార్థులకు స్వేచ్ఛ, సాధికారత కల్పించడం.
5. స్థానిక విషయాలతో, అభిరుచులతో కూడిన జాతీయ స్థాయిలో పాఠ్య పుస్తకాలు రూపొందించడం.
6. విద్యార్థుల అభివృద్ధి కోసం మూల్యాంకనంలో మార్పు చేయడం
7. ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా వృత్తిపరమైన అభివృద్ధి పెంపొందించడానికి సంవత్సరానికి ఒకసారి 50గంటల శిక్షణ ఇవ్వడం.
8. నిష్పక్షపాత, సమ్మిళిత విద్య అందరికీ విద్య పాఠశాల సముదాయాల ద్వారా సమర్థ వంతమైన, ప్రభావంతమైన పాలన అందించడం.

## సూత్రాలు..

వివేచనాత్మక ఆలోచన, ఆచరణ, దయ, సహానుభూతి, సాహసం, పట్టుదల ,శాస్త్రీయ దృక్పథం ,సృజనాత్మకత, సరైన నైతిక భావనలు, విలువలు గల మంచి మానవుని తయారు చేయడమే ఈ విద్యా వ్యవస్థ యొక్క ముఖ్య ఉద్దేశం. నిబద్ధత, ఉత్పాదక సామర్థ్యం ,సమాజ సేవా భావం గల వ్యక్తులను తయారు చేయాలి. తద్వారా రాజ్యాంగంలో ఆశించిన సమానత్వం, సమ్మిళి తత్వం బహుళతతో కూడిన సమాజం నిర్మించబడుతుంది.

## దార్శనికత.

భారతీయ విలువలు పునాదిగా గల, సమాన అవకాశాలు గల, చైతన్యవంతమైన జ్ఞాన సమాజం రూపొందించే ఉన్నత గుణాత్మకతగల విద్యను అందించడమే ఈ విధానం యొక్క ముఖ్య లక్ష్యం. దీని ద్వారా భారతదేశం ప్రపంచంలో ఉన్నత శక్తిగా రూపొంది మళ్ళీ ప్రపంచ గురుస్థానాన్ని చేరుకునే విధంగా మన నూతన విద్యా విధానము కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది.

## అమలు విధానం ఇలా

1. చిత్తశుద్ధితో అమలు చేయాలనే భావన చాలా ముఖ్యమైనది.. వ్యవస్థలో భాగమైన ప్రతి ఒక్కరి యొక్క మైండ్ సెట్ మన లక్ష్య సాధన వైపే అడుగు వేయాలి.
2. దశలవారీగా అమలు చేయడం .ప్రతి విధాన బిందువుకు అనేక సోపానాలు గుర్తించడం. ప్రతి సోపానం కూడా విజయవంతంగా అమలు చేయడం.
3. ప్రాధాన్యత క్రమం. అత్యంత ముఖ్యమైన ,బలమైన పునాదిగా చెప్పవచ్చు
4. ఈ విధానం అమలులో సమగ్రత అతి కీలకమైన అంశం. ఇది పరస్పర అంతఃసంబంధం గల సమగ్ర విధానాన్ని సూచిస్తుంది.
5. విద్య ప్రస్తుతం ఉమ్మడి జాబితాలో అంశం కాబట్టి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు జాగ్రత్తగా ప్రణాళికలు వేయడం ,సంయుక్త పర్యవేక్షణ ,సహకారంతో అమలు చేయడం చాలా ముఖ్యం
6. మానవ, మౌలిక వసతులు ఆర్థిక వనరుల కేంద్ర రాష్ట్రాలు సకాలంలో సమకూర్చడం ఈ విధంగా సంతృప్తికరమైన అమలుకు కీలకంగా భావించవచ్చు.

ప్రతి విద్యార్థికి మెరుగైన భవిష్యత్తును అందించే రోడ్ మ్యాప్ 2020. విద్యార్థులు, తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు వ్యవస్థలో ఏవైతే భాగంగా ఉంటాయో అవన్నీ కూడా ఒక బాధ్యతగా సరైన కార్యాచరణతో ముందుకు వెళ్లే విధంగా మన విద్యా విధానం సూచించడం జరిగింది. దాన్ని మనం తప్పకుండా అమలు పరిచి అనుకున్న లక్ష్యాన్ని సాధిద్దాం అభ్యసన సంక్షోభాన్ని అధిగమిద్దాం..

*- గంగిరెడ్డి మాచుపల్లె*
*లెక్చరర్, సోషల్ సైన్స్, SCERT*






www.tlm4all.com

# విద్యార్థి మిత్ర కిట్.. సూపర్ హిట్

**సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర అందుకున్న విద్యార్థుల సంతోషం**

**పాఠశాల పున: ప్రారంభం రోజు నుంచే పంపిణీ ఆరంభం**

**పేరు, రంగులు, నాణ్యత అద్భుతం అంటున్న తల్లిదండ్రులు, టీచర్లు**

విజన్ ఉంటే.. అది నిజం చేసుకోవం ఏమంత కష్టం కాదు..
విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు తనయుడు నారా లోకేష్ ఒక ఛాలెంజుగా మానవవనరుల శాఖని తీసుకున్నారు.

మానవవనరులు అంటే విద్యా శాఖే..

ఒక వైపు గత ప్రభుత్వ హయాంలో విషమయమైన విద్యావ్యవస్థ..
మరోవైపు సంఘాలు, రాజకీయాలు.. నిధుల లేమి... సమస్యలు...

ఇన్ని సవాళ్లను ఇంకెవరైనా స్వీకరించరు.. నారా లోకేష్ మాత్రమే ఛాలెంజుగా స్వీకరించారు.

విద్యా శాఖలో ఒక్కో సమస్య పరిష్కరించుకుంటూ వస్తున్నారు..
సంస్కరణలు అమలు చేస్తూ సత్ఫలితాలు రాబడుతున్నారు..

ప్రభుత్వ పాఠశాలలు , కాలేజీలు తెరిచేసరికి విద్యార్థులకు ఇవ్వాల్సిన పుస్తకాలు, యూనిఫాం, బ్యాగు, బూట్లు, సాక్సులు, బెల్టు వంటివి ఇవ్వాలనేది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యం. ఈ పథకానికి పేరు కూడా స్ఫూర్తిగా ఉండాలని గురువులకే గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థి మిత్ర అని నామకరణం చేశారు. నాణ్యమైన, ఆకర్షణీయమైన, ఏ విధమైన రాజకీయ భావజాలాలకు దగ్గరకు కూడా రాని రంగులతో ఇవన్నీ రూపొందించారు. ప్రణాళిక ప్రకారం స్కూళ్లకు చేర్చారు. తొలి రోజు నుంచే పంపిణీ ఆరంభించి పూర్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేసిన 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్ తో విద్యార్థులు చిరునవ్వుతో పాఠశాలలకు హాజరవుతున్నారు.




### కిట్ లో ఏముంటాయి?

2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా ఒకటి నుండి 10 వ తరగతి చదివే ప్రతి విద్యార్థికి ఇచ్చే 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' స్టూడెంట్ కిట్ లో మూడు జతల యూనిఫాం క్లాత్, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, నోటు పుస్తకాలు, ఒక జత బూట్లు, 2 జతల సాక్సులు, బెల్టు, బ్యాగు, ఆక్స్ ఫర్డ్ పిక్టోరియల్ డిక్షనరీ ఉంటాయి. రాజకీయ రంగులు, పార్టీ చిహ్నాలు, బొమ్మలు లేకుండా అందరూ మెచ్చేలా కిట్ ఉంది.

ఈ ఏడాది ప్రభుత్వ కాలేజీల్లో ఇంటర్మీడియేట్ చదివే విద్యార్థులకు నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు అందజేయడంతో ప్రభుత్వం నూతన ఒరవడి చూపింది.

### కిట్ విలువ@ రూ. 2279

సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కింద ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి గానూ 35,94,774 మంది విద్యార్థులకు కిట్లు అందించేందుకు రూ.953.71 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో కేంద్రం రూ.175.03 కోట్లు, రాష్ట్రం రూ.778. 68 కోట్లు భరిస్తాయి. ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలు, బెల్ట్, బూట్లు, బ్యాగ్, డిక్షనరీ, పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, మూడు జతల యూనిఫామ్స్ అందిస్తారు. ఒక్కో విద్యార్థికి అన్ని వస్తువులతో కూడిన కిట్టు ఇవ్వడానికి రూ. 2279 వ్యయం కానున్నట్లు ప్రభుత్వం అంచనా వేసింది. ఇవి కాకుండా యూనిఫాం కుట్టుకూలి కింద 1-8 తరగతులకు రూ.120. 9, 10 తరగతుల వారికి రూ.240 చెల్లించనున్నారు.




### ఆకర్షణీయమైన యూనిఫాం క్లాత్

సరికొత్త రంగులతో యూనిఫాం క్లాత్ ఆలీవ్ గ్రీన్ ప్యాంట్ / గౌను, లైట్ ఎల్లో, గ్రీన్ చారల చొక్కా క్లాత్ అందించారు. గతంలో ప్రింటెడ్ షర్టింగ్ యూనిఫాం క్లాత్ అందజేసేవారు. ఈ ఏడాది క్లాత్ నాణ్యత పెంచుతూ డైడ్ ఓవెన్ క్లాత్ అందజేశారు. దీనివల్ల క్లాత్ రెండు వైపులా ఒకేలా కనిపిస్తూ విద్యార్థులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుంది.



www.tlm4all.com

## మైనార్టీ మీడియంలోనూ ఆక్స్ ఫర్డ్ డిక్షనరీలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 2025-26 విద్యా సంవత్సరానికి SRKVM-I పథకం కింద ఆరో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు ఆక్స్ఫర్డ్ డిక్షనరీలతో పాటు మైనార్టీ మీడియం డిక్షనరీలను కూడా పంపిణీ చేయనుంది. గతంలో ఆరో తరగతి చదువుతున్న మైనార్టీ మీడియం విద్యార్థులకు కూడా ఇంగ్లీష్ – ఇంగ్లీష్ – తెలుగు ఆక్స్ ఫర్డ్ డిక్షనరీలు మాత్రమే అందజేసేవారు. ఈ ఏడాది మైనార్టీ మీడియంలో చదువుతున్న విద్యార్థులకు, అదే విధంగా ప్రథమ భాష మైనర్ మీడియం ఉన్న ఆరో తరగతి విద్యార్థులకు (ఇంగ్లీష్-ఇంగ్లీష్-తమిళ్, ఇంగ్లీష్-ఇంగ్లీష్-ఒడియా, ఇంగ్లీష్-ఇంగ్లీష్-ఉర్దూ) ఆక్స్ఫర్డ్ డిక్షనరీలను పంపిణీ చేయనున్నారు.


New School Bag




### పిక్టోరియల్ డిక్షనరీ

ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థులకు మరింత ఆకర్షణీయంగా పిక్టోరియల్ డిక్షనరీలు అందచేసారు.

### పారదర్శక టెండర్లు.. ప్రభుత్వానికి రూ. 63.80 కోట్లు ఆదా

గత ప్రభుత్వంలో విద్యాకానుక కింద సరఫరా చేసిన సామగ్రితో పోల్చితే ప్రస్తుత టెండర్లలో ప్రభుత్వానికి మొత్తంగా రూ.63.80కోట్లు ఆదా అయ్యాయి. ఈ విద్యా సంవత్సరం రూ. 676.15 కోట్లుకు (ECV) టెండర్లు పిలవగా సరఫరాదారులు రూ. 612.35 కోట్లుకు కోట్ చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఏపీ ఇ – ప్రొక్యూర్మెంట్ ద్వారా పారదర్శకంగా టెండర్లు నిర్వహణ ద్వారా ప్రభుత్వానికి రూ.63.80 కోట్లు ఆదా అయ్యాయి.

### క్యూసీఐ (క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ద్వారా మూడంచెల నాణ్యత తనిఖీ

సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్ లోని ప్రతి వస్తువు నాణ్యత విషయంలో ఎక్కడా ప్రభుత్వం రాజీపడటం లేదు. దీనికోసం ఆంధ్రప్రదేశ్ లో 'క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా'ను తొలిసారిగా నాణ్యత పరిశీలన కోసం ఒప్పందం చేసుకుని, ప్రతి వస్తువు మూడంచెల తనిఖీ చేసిన తర్వాతే విద్యార్థులకు కిట్ పంపిణీ చేయడం జరుగుతుంది.

### మూడంచెల తనిఖీ విధానం ఇదీ...

ఫేజ్ 1 : సరఫదారు కొనుగోలు చేసిన ముడి సరుకు తనిఖీ

ఫేజ్ 2: ఉత్పత్తి దశ(ప్రొడక్షన్)లో వస్తువులు తనిఖీ

ఫేజ్ 3: పూర్తి స్థాయిలో తయారై, రవాణాకు సిద్ధంగా ఉన్న వస్తువుల తనిఖీ.

### క్వాలిటీ వాల్ ఏర్పాటు

విద్యార్థులకు సరఫరా చేసిన కిట్ లో వస్తువులు 'క్వాలిటీ వాల్' లో ప్రదర్శించడం ద్వారా నాణ్యతా ప్రమాణాలను లబ్ధిదారులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి మండల స్టాకు పాయింటులో 'క్వాలిటీ వాల్' ఏర్పాటు చేశారు.


యూనిఫాం పచ్చని రంగుతో కార్పొరేట్ స్కూల్సుని తలదన్నేలా ఉందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

బ్యాగులు చాలా నాణ్యంగా ఉన్నాయని విద్యార్థులు చెబుతున్నారు.

పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్ పై సంబంధిత సబ్జెక్ట్ రిలేటెడ్ బొమ్మలు ఉండడం విద్యార్థులు చదువుపై మరింత ఆసక్తి కలుగుతుందని టీచర్లు అంటున్నారు.

విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఆలోచనలమేరకు అవినీతిని అరికట్టి, నాణ్యమైన, ఆకర్షణీయమైన, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను అందజేయడం పాఠశాలల్లో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు సంతోషంగా ఉన్నారు.

### 'యాప్ ద్వారా' నిరంతర పర్యవేక్షణ



సర్వేపల్లి రాధాకృష్ణన్ 'విద్యార్థి మిత్ర' యాప్ ద్వారా ఎండ్ టు ఎండ్ మోనటరింగ్ నిర్వహించడం జరుగుతుంది. దీనిద్వారా సరఫరాదారులు తమ ముడిసరుకు (రా మెటీరియల్) కొనుగోలు దగ్గర నుండి చివరి లబ్ధిదారునికి చేరేవరకు యాప్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుంది. ఇందులో ముడి సరుకు కొనుగోలు, క్యూసీఐ తనిఖీ – ఆమోదం, మండల స్టాకు పాయింట్లకు పంపిణీ, ఫ్యాక్టరీ నుండి సరుకుతో కూడిన లారీ వివరాలు అనగా వాహనం నంబరు, డ్రైవర్ నంబరు, బయలు దేరిన తేదీ, మండల కేంద్రానికి చేరుకునే తేదీ వంటి వివరాలతో రవాణా ట్రాక్, పాఠశాలలకు పంపిణీ, విద్యార్థికి కిట్ అందజేత, విద్యార్థులకు కిట్ అందినట్లు బయోమెట్రిక్ కన్ఫర్మేషన్.



– డా.ఎం.ఆర్.
ప్రసన్నకుమార్,
ఏఎస్పీడీ, సమగ్ర శిక్షా



www.tlm4all.com




# షైనింగ్ స్టార్స్ ★★★

## ఏపీ బ్రాండ్ అంబాసిడర్స్

**ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం**

**వచ్చే ఏడాదినుంచి ప్రభుత్వ స్కూళ్ల ఉత్తమ విద్యార్థులతో యాడ్స్**

**కష్టపడి పనిచేయడంలో చంద్రబాబుగారిని స్ఫూర్తిగా తీసుకోవాలి**

**షైనింగ్ స్టార్స్ పేరుతో ఉత్తమ విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందన**

ఈరోజు మేము చేపట్టిన సంస్కరణల కారణంగా ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో మ్యాజిక్ జరుగుతోంది, దీనిపై దేశవ్యాప్తంగా చర్చసాగుతోంది, రాబోయే రోజుల్లో ఎపి మోడల్ ఎడ్యుకేషన్ కోసం పట్టుదలతో ముందుకు సాగుతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో జరిగిన షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభ కనబర్చిన 47 మంది విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయస్థాయి స్ఫూర్తి ప్రదాతలు రచించిన 9 పుస్తకాలు (బిల్ గేట్స్ (సోర్స్ కోడ్), రతన్ టాటా ఎ లైఫ్ (థామస్ మాథ్యూస్), ఎపిజె అబ్దుల్ కలాం (వింగ్స్ ఫైర్), ఇంద్రానూయి (మై లైఫ్ ఇన్ ఫుల్), శరణి పొంగూరు (మైండ్ సెట్ షిఫ్ట్), జాన్ క్లియర్ (అటమిక్ హ్యాబిట్స్), యండమూరి వీరేంద్రనాథ్ (విజయానికి 5 మెట్లు), గుంటూరు శేషేంద్రశర్మ (ఆధునిక మహాభారతం), చాగంటి కోటేశ్వరరావు (వినదగునెవ్వరు చెప్పిన) గిఫ్ట్ హ్యాంపర్, శాలువా, మెడల్ ను మంత్రి లోకేష్ బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది, ఆర్థిక ఇబ్బందులున్నా తల్లిదండ్రులు తలెత్తుకు తిరిగేలా చేశారు. ఎన్నికష్టాలు ఎదురైనా లక్ష్యసాధన కోసం జీవితంలో కసి, పట్టుదలతో ముందుకు సాగాలి. ఈ విషయంలో ముఖ్యమంత్రి




చంద్రబాబునాయుడును చూసి విద్యార్థులు నేర్చుకోవాలి. ప్రజలకు సేవ చేయాలన్న తపనతో ఆయన అహర్నిశలు కష్టపడుతుంటారు.

### సవాళ్లు ఎదురైనా సంస్కరణలు ముందుకే!

అనేక సవాళ్లు ఉన్నప్పటికీ విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్నాం. ప్రభుత్వ విద్యావ్యవస్థలో మార్పు తేవాలని పట్టుదలతో ముందుకు సాగుతున్నాం. నేడు మీరు సాధించిన విజయాల వల్ల సమాజంలో ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు. వచ్చే ఏడాది నుంచి ప్రైవేటు స్కూళ్ల మాదిరి ప్రభుత్వ స్కూళ్లలో ఉత్తమ ఫలితాలపై పత్రికల్లో ప్రకటనలు ఇస్తాం. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. కష్టతరమైన విద్యాశాఖను కావాలని చంద్రబాబు గారిని అడిగి తీసుకున్నా. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలంటే కఠినమైన లక్ష్యాలను ఎంచుకుని ముందుకుసాగాలి. కష్టపడి చదవడానికి ప్రత్యామ్నాయం లేదనే విషయం విద్యార్థులంతా గమనించాలి.

### సవాళ్లను అధిగమించేవారే విజేతలు

జీవితం అనేది నల్లేరుపైనడక కాదు. భగవంతుడు ఒక్కో కుటుంబానికి ఒక్కో పరీక్ష పెడతాడు. ఆ పరీక్షను ఎదుర్కొనే శక్తిని కూడా ఇస్తాడు. పరీక్షను సవాలుగా తీసుకుని అధిగమించే వారే విజేతలుగా నిలుస్తారు. నేను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వ విద్యలో ప్రారంభించిన సంస్కరణలతో సత్ఫలితాలు వస్తున్నాయి. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవిస్తూ పాఠ్యపుస్తకాల ఇంటిపనుల చిత్రాలను స్త్రీ, పురుషులకు చెరోసగం కేటాయించాం. తల్లిదండ్రులు కలలు నెరవేర్చడానికి విద్యార్థులు కష్టపడటంతో ఇష్టపడి చదవాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కూడా బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాం. అందువల్లే ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు వచ్చాయి. ఉన్నత విద్యలో పూర్తి ఫీజు రీ ఎంబర్స్ మెంట్, పిజి ఫీజు రీఎంబర్స్ మెంట్ అమలుచేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్నిరకాలుగా అండగా నిలుస్తాం. ఇప్పుడు మీరు సాధించిన



www.tlm4all.com

విజయాలు చూసిన తర్వాత బ్యాచ్ విద్యార్థులు స్ఫూర్తి పొందాలి. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు కన్నా తక్కువ కాదని మీరు సాధించిన ఫలితాలే నిదర్శనం. వందరోజుల యాక్షన్ ప్లాన్ తో మంచి ఫలితాలు సాధించిన అధికారులకు అభినందనలు.

## పేదరికం నుంచి బయటపడేసే ఆయుధం విద్య!

**విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ...**
ఈ రోజు అద్భుత విజయాలు సాధించిన ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులను చూస్తుంటే రెండు కళ్లు సరిపోవడం లేదు. మంత్రి లోకేష్ గారికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులంటే అమితమైన ప్రేమ. విద్య అనేది పేదరికం నుంచి బయటపడేసే బలమైన ఆయుధం. సమాజంలోని జటిల సమస్యల పరిష్కారం విద్యద్వారా మాత్రమే సాధ్యం. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు సాధించిన ఈ విజయాలు భవిష్యత్ బ్యాచ్ లకు స్ఫూర్తినిస్తాయి. మీ నుంచి సునీతా విలియమ్స్, సుందర్ పిచాయ్, అబ్దుల్ కలామ్ వంటి మేధావులు రావాలి. జూనియర్లను ప్రోత్సహించి ప్రభుత్వ బడులు ప్రైవేటుకు తక్కువకాదని చాటిచెప్పాలని కోరారు.

## ఈ విజయాలే భవిష్యత్తుకు నిచ్చెన మెట్లు

**పాఠశాల విద్యశాఖ కమిషనర్ విజయరామరాజు మాట్లాడుతూ...**
ఈరోజు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన విజయాలు వారి భవిష్యత్తుకు నిచ్చెనమెట్లు. మీలో చాలామంది ఐఎఎస్ కావాలని తమ మనోగతాన్ని వ్యక్తం చేయడం ఆనందంగా ఉంది. జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ఇదొక ప్లాట్ ఫాం లాంటిది. వచ్చేఏడాది టాప్-20లో అత్యధికులు ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు ఉండేలా కృషిచేస్తాం. డిసెంబర్ నాటికి సిలబస్ పూర్తిచేసి వందరోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధిస్తామని అన్నారు.

## డ్రీమ్ వాల్ పై విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలు

ఈ సందర్భంగా విద్యార్థులు జీవితంలో తమ లక్ష్యాన్ని వివరిస్తూ డ్రీమ్ వాల్ పై మనోగతాన్ని తెలియజేశారు. ఐఎఎస్ అయి దేశానికి, రాష్ట్రానికి సేవలందించాలని భావిస్తున్నట్లు చంద్రకళ, సమీర, సుచరిత, అక్షిత, సాయిరామ్, కీర్తిక, డ్రీమ్ వాల్ పై తమ మనోభావాలను వెల్లడించగా, అనంతపురానికి చెందిన లక్ష్మీనరసింహారెడ్డి ఏరోనాటికల్ ఇంజినీర్ కావాలన్నది తమ లక్ష్యంగా వాల్ పై రాశాడు. తాము డాటా సైంటిస్ట్ కావాలని ఉందని తిరుపతికి చెందిన అనీష్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలని ఉందని దాక్షిణ్య (అనంతపురం), దివ్యశ్రీ (బాపట్ల), డాక్టర్ అయి పేదలకు సేవచేస్తామని హర్షిత (శ్రీకాకుళం), ఆశాజ్యోతి (అనకాపల్లి), ఇన్ కంటాక్స్ ఆఫీసర్ కావాలని ఉందని సంతోష్ (చీరాల) రాశారు. ఆ తర్వాత గ్రాటిట్యూడ్ వాల్ పై జీవితంలో తమ ఉన్నతికి కృషిచేసిన తల్లిదండ్రులు, టీచర్ల పేర్లనులిఖించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరక్టర్ విజయరామరాజు, సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ప్రభుత్వ పరిక్షల విభాగం సంచాలకులు శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్కూలులో పరీక్ష, అసెంబ్లీలో ప్రశ్నల్లో ఏది కష్టం?! స్కూల్ డేస్ లో నేను లాస్ట్ బెంచ్, అల్లరి బ్యాచ్! చంద్రబాబు గారి స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చా! ఇష్టమైన కొటేషన్.. డేర్ టు డ్రీమ్... స్ట్రైవ్ టు అచీవ్

### విద్యార్థుల సరదా ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలు

అమరావతి: షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో పదోతరగతి ఉత్తమ విద్యార్థులకు సత్కార కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సరదా ప్రశ్నలకు మంత్రి లోకేష్ ఉత్సాహంగా సమాధానాలిచ్చారు. మీకు స్కూలులో పరీక్షలు కష్టంగా ఉండేవా, అసెంబ్లీలో సభ్యులు అడిగే ప్రశ్నలు కష్టమా అని చీరాలకు చెందిన సంతోష్ ప్రశ్నించగా, పరీక్షలు రాయడం, అసెంబ్లీలో సమాధానాలు చెప్పడం రెండూ కష్టమైనవే. అయితే అసెంబ్లీ ప్రశ్నలను ఎదుర్కోవడం పూర్తిగా భిన్నమైనది. ప్రతిపక్షం సభలో లేకపోయినప్పటికీ అధికారపక్షం సభ్యులు ప్రతిపక్షం కంటే కష్టమైన ప్రశ్నలు అడుగుతున్నారని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిరోజూ తనకు మూడు ప్రశ్నలు వచ్చాయని, వాటికి సమాధానం చెప్పేందుకు ఎంతో ప్రిపేర్ కావాల్సి ఉంటుందని తెలిపారు. స్కూల్ డేస్ లో నేను లాస్ట్ బెంచి అని, తమది అల్లరి బ్యాచ్ అని సరదాగా సమాధానమిచ్చారు. మీకు ఇష్టమైన కొటేషన్ ఏమిటని ఒక విద్యార్థి ప్రశ్నించగా చంద్రబాబు గారి "డేర్ టు డ్రీమ్... స్ట్రైవ్ టుఎచీవ్" అనే కోట్ తమకు ఇష్టమైనదని చెప్పారు.



## షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమంలో విద్యార్థుల స్పందన

ప్రభుత్వ పాఠశాలల్లో మంచి క్వాలిఫైడ్ టీచర్స్ సహకారంతో చదువుకుని కూడా ర్యాంకర్లు అవ్వొచ్చని, రుజువైందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు పొందిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్-2025 పేరుతో ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సన్మానించారు.



www.tlm4all.com

మా తర్వాతి తరాలు స్ఫూర్తిపొందుతారు.

**అంగడి పావని చంద్రిక**, విద్యార్థిని
మార్కులు **598**/600
పాఠశాల **జడ్పీ హైస్కూల్**, ఒప్పిచర్ల
కారంపూడి మండలం, పల్నాడు జిల్లా

మాకు చాలా గర్వంగా ఉంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన మమ్మల్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు సన్మానిస్తారని అసలు ఊహించలేదు. గతంలో కంటే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పెరిగింది, రుచి కూడా బాగుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివి 598 మార్కులు రావడం పట్ల మా తల్లిదండ్రులు గర్వంగా భావిస్తున్నారు. లోకేష్ గారు ప్రోత్సాహం వల్ల తర్వాతి తరాల పిల్లలు స్ఫూర్తి పొందుతారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని మా మార్కుల ద్వారా రుజువైంది. ఐఏఎస్ కావాలనేది నా లక్ష్యం.

ఇలాంటి మెడల్స్ ఎన్నో అందుకోవాలి

**కంచరాన జ్యోషిత**, విద్యార్థిని
మార్కులు **597**/600
పాఠశాల **జడ్పీ హైస్కూల్**, హరిపురం
మందస మండలం, శ్రీకాకుళం జిల్లా

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి చేతుల మీదుగా మెడల్ అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఐఐటీ స్థాయిలో పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. అన్ని సబ్జెక్టుల్లో బోధన బాగుంది. ఇలాంటివి మరెన్నో సాధించాలి. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ గారు బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చాలా మార్పులు వచ్చాయి. టీచింగ్ కూడా బాగుంది. సాఫ్ట్ వేర్ ఉద్యోగిని కావాలనేది నా లక్ష్యం. యూపీఎస్సీ సాధించి ప్రజలకు సేవ చేస్తా.

లోకేష్ గారితో సన్మానం అందుకుంటానని అసలు ఊహించలేదు

**షేక్ సమీర**, విద్యార్థిని
మార్కులు **596**/600
పాఠశాల **జడ్పీ గర్ల్స్ హైస్కూల్**, మాచర్ల
పల్నాడు జిల్లా

మా నాన్న ఎలక్ట్రీషియన్. మేం ముగ్గురం అక్కాచెల్లెళ్లం. నా ఇద్దరు చెల్లెళ్లు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారు. పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం చాలా ఇంప్రూవ్ అయింది. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ గారు వచ్చిన తర్వాత స్టడీ మెటీరియల్ అందించారు. ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ కు ముందు జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించడం చాలా ఉపయోగపడింది. ఎలా చదవాలో చెప్పారు. లోకేష్ గారితో సన్మానం అందుకుంటానని అసలు ఊహించలేదు. పల్నాడు జిల్లాలో అత్యధికంగా 598 మార్కులు వచ్చాయి. మా ఎమ్మెల్యే గారు జిల్లా ఫస్ట్, సెకెండ్ వచ్చిన వారికి లక్ష రూపాయల నగదు బహుమతి అందించారు. మా మార్కులు పట్ల ఎంతో ఆనందించారు. ఇంటర్ లో ఉచిత విద్య అందిస్తామని చెప్పారు. ఐఏఎస్ కావాలనేది నా లక్ష్యం.

పదో తరగతి పరీక్షలకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ సత్ఫలితాలను ఇచ్చింది

**కనితి కిషోర్**, దివ్యాంగ విద్యార్థి
మార్కులు **487**/500
పాఠశాల **జడ్పీ హైస్కూల్**, హుకుంపేట, రాజమండ్రి
తూర్పుగోదావరి జిల్లా

మంత్రి గారిని ఇలా కలవడం వండర్ ఫుల్ ప్రోగ్రామ్. పదో తరగతి పరీక్షలకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ సత్ఫలితాలను ఇచ్చింది. ఉదయం 8 గం.ల నుంచి సాయంత్రం 5.30 గం.ల వరకు స్టడీ అవర్స్ పెట్టారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాగా ప్రోత్సహించారు. అంగవైకల్యం ప్రతిభకు అడ్డుకాదని నిరూపించాలని చెప్పారు. ఐఎఫ్ పీ ప్యానల్స్, మంచి లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ బాగుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం బాగుంది. విద్యార్థి మిత్రకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరు పెట్టడం వండర్ ఫుల్ డెసిషన్. దివ్యాంగ విద్యార్థులు పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని, అందరిలానే మనం అనేది నా సలహా. పేదలకు అన్నివిధాల అండగా నిలబడేందుకు భవిష్యత్ లో ఐఏఎస్ కావాలనేది నా లక్ష్యం.

ఉపాధ్యాయుల ప్రోత్సాహం గొప్పది

**అంగడి సంధ్య**, విద్యార్థిని పావని చంద్రిక తల్లి

మంత్రి నారా లోకేష్ గారి చేతుల మీదుగా మా పాప సత్కారం పొందడం చాలా ఆనందంగా ఉంది. చిన్నప్పటి నుంచి కష్టపడి చదివేది. ఉదయం 4 గం.లకే నిద్ర లేస్తుంది. ఆరోగ్యం బాగాలేకపోయినా పాఠశాలకు వెళ్లేది. ఉపాధ్యాయులు సబ్జెక్టుల్లోని అనుమానాలను నివృత్తి చేసేవారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ బాగా ఉపయోగపడింది. ఎన్ఎమ్ఎమ్ఎస్ టాలెంట్ టెస్ట్ లో కూడా ప్రథమస్థానంలో నిలిచేది. ఉపాధ్యాయులు బాగా ప్రోత్సహించారు.





www.tlm4all.com




బాలల భవిత, భద్రత కోసం

# పరిశుభ్రమైనగాలి, నీరు, వాతావరణం కావాలి



***ప్రియమైన నేటి, రేపటి బాలల్లారా,***
***నేను ఎందుకు భయపడుతున్నాను?***

ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి బాలలందరికీ స్వచ్ఛమైన పరిసరాలు, పరిశుభ్రమైనగాలి, నీరు, ఆహారం కావాలనేది చెప్పవలసి రావడం విచారకరమైన విషయం. బాలల ఆరోగ్యం, వారి హక్కుల విషయంలో సాధించిన అభివృద్ధి అంతా శీతోష్ణస్థితి మార్పులవల్ల చిన్నచూపునకు గురి అయ్యింది.

ప్రపంచవ్యాప్తంగా ఆహార కొరత ఏర్పడడానికి శీతోష్ణస్థితి మార్పులు కారణం అని ప్రపంచ ఆరోగ్య సంస్థతెలిపింది. పెరుగుతున్న కరువుకాటకాలు, వరదలు... ఆహారోత్పత్తి తగ్గడానికి దారి తీయడంవల్ల భావితరం బాలలు... ఆకలి, పోషకాహార లోపానికి గురికానున్నారు. శీతోష్ణస్థితి మార్పువల్లసంభవిస్తున్న తీవ్ర వాతావరణ పరిణామాలు... మరింత తరచుగా, మరింత వినాశకరమైన ప్రకృతి వైపరీత్యాలను కొనితేవడాన్ని మనం గమనిస్తూనే ఉన్నాం. ఈ కారణాలవల్ల 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా వలసపోయే వారి సంఖ్య 200 మిలియన్లు ఉంటుందని... అది ఇంకా పెరిగి ఒక బిలియన్ మేరకు కూడా చేరవచ్చని అంచనా.

ఉష్ణోగ్రతలు పెరగి నీటివనరులు తగ్గడం వల్ల నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు పిల్లల మీద తమ ప్రతాపాన్ని చూపుతాయి. ఈ రోజున అర బిలియన్ మంది పిల్లలు... అత్యధిక నీటి ముంపునకు గురయ్యే ప్రాంతాల్లోనూ... 160 మిలియన్ల మంది పిల్లలు ఎక్కువగా కరువు కాటకాలు సంభవించే ప్రాంతాల్లోనూ నివసిస్తున్నారు. వ్యవసాయం, పశువుల మేత, చేపల పెంపకం మీద ఆధారపడి ఉన్న ప్రాంతాలు... శీతోష్ణస్థితి మార్పుల పరిణామాల తాకిడికి లోనయే పరిస్థితి నెలకొన్నది. రానున్న రోజుల్లో వర్షపాతం గణనీయంగా తగ్గవచ్చునని అంచనాలు తెలియజేస్తున్నాయి. ఉష్ణోగ్రతలు కూడా ఒకటిన్నర రెట్లు వేగంగా పెరుగుతున్నాయి. పరిస్థితులు ఇలా ఉండగా ఈ ప్రాంతంలోని పేదవారు మరింత పేదవారుగా మారుతున్నారు.

ఇప్పటికే బాలల ఆరోగ్యం హరిస్తున్న వాయు కాలుష్యం, హానికరమైన వ్యర్థాలు, భూగర్భ జలాల కాలుష్యం మొదలైనవి... పై సమస్యలకు జతకూడుతున్నాయి. 2017లో సుమారు 300 మిలియన్ల మంది పిల్లలు ... అంతర్జాతీయ సూచనలకన్నా 6 లేదా అంతకన్నా కొన్ని రెట్లు ఎక్కువగా బహిరంగ కాలుష్యం ఉంటున్న ప్రదేశాల్లో నివసిస్తున్నారు. దానివల్ల ... ఐదు సంవత్సరాల కన్నా తక్కువ వయసు ఉన్న పిల్లలు ... ప్రతియేటా ... సుమారు 6 లక్షల మంది చనిపోతున్నారు. అంతకంటే ఎక్కువ మంది ఎదుగుతున్న పిల్లలు ... మెదడు, ఊపిరితిత్తులకు సంబంధించిన నయం చేయలేని సమస్యలకు గురవుతున్నారు.

2040 సంవత్సరం వరకు... నలుగురు బాలల్లో ఒకరు... నీటి ఎద్దడి చాలా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివసించబోతున్నారు. వేలాదిమంది బాలలు జల కాలుష్యానికి గురై జబ్బుల బారిన పడనున్నారు. పుష్కలంగా లభిస్తూ, అందుబాటులో ఉండే పరిశుభ్రమైన నీటి సరఫరాను నిర్వహించడం, రక్షించడంతో పాటుగా ... ప్లాస్టిక్ వ్యర్థాలను విసర్జించడంలో మెళకువలు ... నేటి బాలల ఆరోగ్య సమస్యలను నిర్ణయించనున్నాయి.

## నేను ఎందుకు ఆశావహంగా ఉన్నాను?

శీతోష్ణస్థితి మార్పుల తీవ్రతను అదుపులో పెట్టడానికి ప్రభుత్వ, వ్యాపార సంస్థలు కలిసికట్టుగా పని చేయాలి. పరిసరాల మార్పు ప్రభావాలకు బాలలు గురికాకుండా చూసే విధానాలను కనుగొనడంపై అత్యంత చొరవ చూపాలి.

తుఫానులు, నీటి కాలుష్యాన్ని తట్టుకునే విధంగా ఉండే నీటి నిలువ పద్ధతులను రూపొందించడం

పాఠశాల భవనాలను బలోపేతం చేయడం, విపత్తులను తట్టుకునే శిక్షణ ఇవ్వడం, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు సహకారం అందించడం... మొదలైన విధానాల ద్వారా ప్రకృతి విపత్తుల వల్ల ఉత్పన్నమయ్యే సమస్యల తీవ్రతను నియంత్రించడానికి యునిసెఫ్ పనిచేస్తున్నది. నూతన ఆవిష్కరణల ద్వారా మంచినీటి జలాశయాలను రక్షించి, మిలియన్ల కొద్ది బాలలను ... నీటి కొరత, అనారోగ్య సమస్యలనుండి కాపాడుకోగలుగుతాము.

వాయు కాలుష్యాన్ని నిరోధించడానికి ... శిలాజ ఇంధనాల వాడకం, వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా వ్యవస్థలను అభివృద్ధిపరచి పునరుద్ధరణీయమైన ఇంధన వనరులను వాడుకోవడం కోసం ... ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు చేయి చేయి కలపాలి. విద్యుదుత్పత్తి కేంద్రాలు, పరిశ్రమలు, వాహనాల కాలుష్యం నియంత్రించడానికి చాలా దేశాలు చర్యలు తీసుకున్నాయి. 2011 లో అమెరికా పరిసరాల పరిరక్షణ సంస్థచేసిన ఓ అధ్యయనం ప్రకారం 1990లోఅమెరికాలో చేసిన Clean Air Act ప్రభావం వల్ల ... ఆ దేశంలో ఖర్చుచేసిన ప్రతి డాలర్... ముప్పై డాలర్ల విలువగల ఆరోగ్య లాభాలను చేకూర్చింది. ఆ విధమైన పాలసీలు ... వాయు కాలుష్య కారకాల నుండి చిన్నారుల మెదళ్లు, ఊపిరితిత్తులను రక్షించడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి.

ఈలోగా, పిల్లల ఆరోగ్యంపైన వాయు కాలుష్యపు చెడు ప్రభావాలను తీసివేయడానికి అనువైన మార్గాలను వెతకాల్సిన అత్యవసరం ఉంది. మంగోలియా రాజధాని, ఉలాన్ బాటర్ లో... చలికాలంలో... ప్రపంచంలోనే ఎక్కడా లేనంతగా... వాయువు కలుషితమై ఉంటుంది. అక్కడ ఉండే 60 శాతం మంది ప్రజలు కాల్చే బొగ్గు

*మిగతా 21 పేజీలో...*



www.tlm4all.com

# పాల్ ల్యాబ్స్.. ఆధునిక విద్యాబోధనకు వేదికలు

**పాల్ ల్యాబ్స్ ద్వారా ఆదర్శవంతమైన విద్యావాతావరణం**

**1224 పాఠశాలల్లో PAL వినియోగం అదరహో..**

**ఏపీలో ప్రప్రథమంగా అమలు**

✍ *గణేశ్ బెహరా*, పీఆర్వో, సమగ్ర శిక్షా



విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతుంది. ఇందులో భాగంగా విద్యా బోధనలో నాణ్యతను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమం పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ (PAL) ప్లాట్ ఫామ్. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 9 తరగతుల విద్యార్థులు గణితం, ఇంగ్లీష్, తెలుగు పాఠ్యాంశాల్లో వెనకబడి ఉంటే, సాంకేతికత సాయంతో PAL ద్వారా విద్యార్థుల సవాళ్లను పరిష్కరించి, తరగతి గదిలో అభ్యసన ఫలితాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా శ్రీకారం చుట్టింది.

## వ్యక్తిగత అనుకూల అభ్యాసం (PAL) అంటే?

కృత్రిమ మేధస్సు (AI), డేటా విశ్లేషణల ద్వారా విద్యార్థి అభ్యాస స్థాయిల ఆధారంగా వారి సామర్థ్యాలకు అనుగుణంగా డిజిటల్ కంటెంట్ అందిస్తుంది. ప్రస్తుత అభ్యాస స్థాయిని గుర్తించడం ద్వారా విద్యార్థులు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో వాటిని నేర్చుకోవడానికి సహాయపడుతుంది. PAL అభ్యాస సాధనాలు విద్యార్థి అభ్యసన ప్రక్రియలో ముందుకు సాగే కొద్దీ, సాఫ్ట్‌వేర్ స్వయంచాలకంగా విద్యార్థి అభ్యాస శైలికి అనుగుణంగా మారుతుంది. వారికి అవసరమైన భావనల స్థిరీకరణ జరిగేలా తగిన కంటెంట్ ను అందిస్తుంది. ఏ విద్యార్థి చదువులో వెనకబడకుండా తరగతి స్థాయి సామర్థ్యాలను సాధించడమే PAL లక్ష్యం.

## ఆంధ్రప్రదేశ్ లో PAL అమలు

విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడానికి సాంకేతికత, వ్యక్తిగత అనుకూల అభ్యాసాన్ని ఉపయోగించడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. ఈ ప్రతిష్టాత్మక ప్రయాణం 2018లో మొదలవగా... 2019 జనవరి నెలలో 60 పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా అమలుపరిచారు. ఇది విజయవంతం కావడంతో ఈ కార్యక్రమాన్ని మరో 500 పాఠశాలలకు విస్తరించారు. 2023 నాటికి, ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని 17 జిల్లాల్లో 564 పాఠశాలలకు విస్తరించింది. ఇది దేశంలోనే ప్రప్రథమంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలుచేయబడుతున్న అడాప్టివ్ లెర్నింగ్ ప్రోగ్రామ్.

PAL అమలు తీరు, విద్యార్థుల పురోగతిని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, జనవరి 2024లో అన్ని జిల్లాల్లోని మరో 700 రెసిడెన్షియల్ పాఠశాలలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించింది. దీనితో, ప్రస్తుతం రాష్ట్రంలో 1224 పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలవుతోంది. ఈ కార్యక్రమాన్ని సీఎస్ఎఫ్ (సెంటర్ స్క్వేర్ ఫౌండేషన్) పర్యవేక్షిస్తూ సమర్థవంతమైన అమలుకు సలహాలు, సూచనలు అందిస్తోంది.

విద్యార్థులకు గణితం, తెలుగు, ఆంగ్ల సబ్జెక్టులలో 6 నుండి 9వ తరగతి వరకు అభ్యసన ఫలితాలను మెరుగుపరచడంపై రాష్ట్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది. విక్రేతల (వెండర్ల) నుండి వచ్చిన కంటెంట్‌ను స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (SCERT) సమీక్షించి, పరిశీలించి, ఆమోదించిన తర్వాత పాఠశాలలకు అందజేయబడుతుంది.

## PAL వినియోగం అదరహో

కేజీబీవీల్లో 55,432 మంది విద్యార్థినులలో 99.28% మంది విద్యార్థినులు చురుకుగా ట్యాబ్‌లను వినియోగిస్తున్నారు. ఇది విద్యార్థినులను చదువుపై నిమగ్నం చేయడంలో, సాధికారత కల్పించడంలో ఈ కార్యక్రమం ప్రభావం చూపుతుంది. ప్రతి క్రియాశీల విద్యార్థిని సగటున 22.52 గంటల చొప్పున దాదాపు 12,48,082 గంటలు PAL (పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్) కార్యక్రమం సద్వినియోగం చేసుకున్నారు.

మిగిలిన పాఠశాలల్లో 1,63,822 విద్యార్థులలో 91.42% విద్యార్థులు చురుకుగా ట్యాబ్‌లను వినియోగిస్తున్నారు. ప్రతి క్రియాశీల విద్యార్థి సగటున 12.5 గంటల వినియోగించగా.. 18,80,187 గంటల సద్వినియోగం చేసుకున్నారు.





www.tlm4all.com



## ఏపీలో పాల్ అమలు శభాష్

"భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ లో PAL కార్యక్రమం అమలు తీరు బాగుంది. దీనివల్ల విద్యార్థుల అభ్యసన స్థాయిలు గతంలో కంటే మెరుగుపడ్డాయి."

– **మైఖేల్ క్రీమర్,** యూనివర్శిటీ ఆఫ్ చికాగో ప్రొఫెసర్, PAL పరిశోధకులు, (నోబెల్ గ్రహీత, 2019)



## పాల్ ల్యాబ్స్ ద్వారా ఆదర్శవంతమైన అభ్యసన వాతావరణం


"ప్రతి విద్యార్థికి ఉన్నతమైన భవిష్యత్తును అందించడానికి PAL కార్యక్రమాన్ని కేటాయించిన పాఠశాలల్లో 100% విజయవంతంగా అమలు చేస్తున్నాయి. పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ (PAL) కార్యక్రమాన్ని అమలు చేయడానికి దాదాపు 4800 మంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడమైంది. 2024-25 విద్యా సంవత్సరానికి నాన్ రెసిడెన్షియల్ 524 పాఠశాలల్లో క్రియాశీలకంగా ఉన్న విద్యార్థులు బేస్‌లైన్ నుండి ఎండ్‌లైన్ మూల్యాంకనాల వరకు సగటున 11% మెరుగుదల చూపించారు. 352 కేజీబీవీల్లో 3 నెలల వ్యవధిలో క్రియాశీలకంగా ఉన్న విద్యార్థులు 6.5% మెరుగుదల చూపించారు. ఇటీవల నోబెల్ బహుమతి గ్రహీత మైకెల్ క్రిమర్ గారి ఆధ్వర్యంలో డెవలప్మెంట్ ఆఫ్ ఇన్నోవేటివ్ ల్యాబ్స్ (చికాగో యూనివర్సిటీ), PAL ప్రభావంపై మూల్యాంకనం నిర్వహించారు. ప్రాథమిక విశ్లేషణ ప్రకారం, PAL పాఠశాలల్లోని విద్యార్థులు అభ్యసన స్థాయిలు మిగిలిన పాఠశాలల్లోని విద్యార్థుల కంటే సుమారు 1.5 నుండి 2.5 రెట్లు అధికంగా ఉన్నాయని తెలపడం సంతోషదాయకం. పాల్ ల్యాబ్స్ ద్వారా ఆదర్శవంతమైన విద్యావాతావరణం రూపొందించాలన్నదే మా ధ్యేయం.





– ***బి. శ్రీనివాసరావు, IAS.,***
రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్ర శిక్షా.





# Nobel laureate lauds PAL scheme

**The Hindu Bureau**
VIJAYAWADA

Renowned economist and Nobel laureate Michael Kremer has lauded effective implementation of the Personalised Adaptive Learning (PAL) mode in Andhra Pradesh.

Prof. Kremer discussed implementation of the programme with officials of the School Education Department on Tuesday and said A.P. was doing better than other States. Secretary, School Education, Kona Shashidhar, Samagra Shiksha State Project Director B. Srinivasa Rao, representatives of Central Square Foundation, an organisation working to transform the school education system across the country in order to improve the learning outcomes of all children, particularly from low-income communities, Sanjay and Aishwarya, School Education department's IT representative Kishore, State Academic Monitoring Office (SAMO) representative Madhavilatha and others were present.

The discussion revolved around the impact of PAL on learning outcomes, research inputs on PAL by the Development Innovation Lab (DIL), expansion of PAL in 700 schools under the World Bank-assisted Supporting Andhra's Learning Transformation (SALT) initiative, extension of PAL remediation to field level, best practices adopted in different states and aspects such as field visits to PAL schools for evaluation.

Chief Minister N. Chandrababu Naidu with Nobel laureate and American development economist Prof. Michael Kremer, in Vijayawada on Tuesday.



www.tlm4all.com



## బాలవాక్కు

భలే భలే రోజులు
మాబడి సాగిన రోజులు
చక చకా పరిగెత్తుతాం
పతంగులు నింగికి ఎగురేస్తాం
వందేమాతర గీతం ఆలపిస్తాం
మువ్వన్నెల జెండా ఖ్యాతిని చాటుతాం

కల్లా కపటమే ఎరుగని మనసులం
తల్లిదండ్రుల ఎద చాటున గువ్వలం
జ్ఞాన బోధ గావించు గురువులు
ఇలలో మా భవితకు దేవుళ్ళు
విద్యాబుద్ధులు నేరుస్తాం
లక్ష సాధనకై బాటలు వేస్తాం
ఓ దేవుడా చిట్టి చేతులు జోతలు నీకే సుమా
చిట్టి పెదవులు ప్రార్ధన ఆలకింపుమా

– **బి ఢిల్లీశ్వరి,** 8వ తరగతి,
ఎన్టీఆర్ మున్సిపల్ హై స్కూల్, శ్రీకాకుళం



## బడికొస్తున్నాం...!

క్రొత్త ఆశలతో... అల్లరి చేస్తూ
క్రొత్త దుస్తులతో... సందడి చేస్తూ
వస్తున్నాం ... మేమొస్తున్నాం

బుడి బుడి అడుగులతో వడి వడిగా
దివిని ,భువిని ఏకం చేస్తూ...
వస్తున్నాం... మేమొస్తున్నాం

గురువులు నేర్పే పాఠం కోసం
పలకా, బలపం పట్టేటందుకు
వస్తున్నాం... మేమొస్తున్నాం

అక్షరాలను నేర్చేటందుకు
ఆటలు ఆడి పాటలు పాడేందుకు
వస్తున్నాం... మేమొస్తున్నాం

చదువులు బాగా చదువుకుని
ఒప్పిస్తాం... మేం మెప్పిస్తాం


బుడతలు కాము చిరుతలమని
చెప్పేస్తాం... మేం చూపిస్తాం

కాన్వెంట్ బడులకు పోటీగా
సాధిస్తాం... మేం రాణిస్తాం

– **కయ్యూరు బాలసుబ్రమణ్యం**
ఎస్జీటి, దిగువసాంబయ్యపాలెం
తిరుపతి.77780277240

*(కొత్త సంవత్సరం పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా)*

## చుక్కలు కలపండి



## రంగులు వేయండి





www.tlm4all.com

## సైబరాసుల వల



సైయంటూ సిద్ధం కాకండి ఓ.టి.పి.అడిగితే
సైబరాసుల వలలో పడితే ఇహ మన పని అథోగతే
ఆధార్ కార్డేలే అని ఇచ్చేయకు ఎట్టివారికైనా
ఆ ఆధారంతోనే సిమ్ కార్డు కొని, నిను ముంచేయును
'నెట్టు'నిలువునా
మన ప్రమేయమన్నది లేకుండానే, ఆర్థిక గుట్టు కాజేయును
మభ్యపెట్టి మాటల్లో దించి, మోసగింతురు 'ఫోన్ పే' చేసి మరీను
డెబిట్ కార్డని, లోన్ పాస్ వర్డని బ్యాంకాఫీసర్స్ మేమంటూనే
డేటా మొత్తం లాగేసాక, అయ్యయ్యో నీ ఖాతా మొత్తం ఖాళీనే
డిజిటల్ కూడలి వాట్సప్ సాక్షిగా, సైబర్ కుట్రలో బాధితులు
డిగ్రీలొందిన విజ్ఞులు కూడా గాలానికి బలై, గగ్గోలు
పిల్లల చేతికి సెల్ ఫోనిస్తే, వీడియో గేముల పేరిట
పిచ్చెక్కించే ఆశలు చూపి, డబ్బుల్లూటీ అటు పిమ్మట
ఏదేదో అయిపోతుందంటూ భయపెట్టేలా కథలల్లి
ఏమాత్రం సమయాన్ని ఈయని కుచ్చు టోపీలు
పెట్టే లొల్లి
కస్టమర్ కేర్ అని చిలక పలుకులతో, ఆన్ లైన్
స్కాముకి ఎగబ్రాకి
కలరింగ్ ఇస్తూ చిక్కించెదరు, ఫేక్ పోస్టులతో
సైబర్ నేరగాళ్లకి
మేల్కోవాలి జనకోటి 'స్లో అండ్ స్టడీ'ని నేర్చాలి
మేడిపండంటి వచ్చు మెయిల్ కి, డిలీట్ బటన్ ని కొట్టాలి
అత్యాశకు లోనవ్వకు నేస్తం, లింకుల బొంకులు తిప్పికొట్టు
అక్కున చేర్చుకో నీ సెల్ ఫోన్ నీ, హ్యాపీ లైఫు ని చేపట్టు.

– **కుదమ తిరుమలరావు**, సాంఘిక శాస్త్రోపాధ్యాయులు,
ఎం.పి.యు.పి. పాఠశాల, పాలఖాండ్యాం. 95056 65748

## ఉడుత సాయం (కథ)

అనగనగా ఓ గుట్ట.

దానిపక్కనే మరో గుట్ట.

భగ్గుమనే ఎండలకు పక్కనున్న గుట్టలో అగ్గి మంటలు చెలరేగాయి.

గుట్టలోని ఓ పిచ్చుక 'అయ్యో... గుట్ట అంతా మాడి మసి అయ్యేట్లుగా ఉందే... అక్కడున్న చెట్టూ చేమా, పక్షులు, జంతువులు ఏమై పోతాయో' అని బాధపడింది. 'నావంతు సహాయంగా ఏదో ఒకటి చేయాలి, మంటల్ని ఆపాలి' అనుకుంది.

అనుకున్నదే తడవుగా పక్కనున్న నీటి కొలను దగ్గరికి వెళ్ళింది. నోటిలోకి నీళ్ళు లాక్కుంది. ఆకాశంలోకి ఎగిరింది. మంటలున్న చోటికి వెళ్ళి నీళ్ళు పోస్తూ ఉంది.

పక్కనున్న పక్షులు "నీకు పిచ్చి పట్టింది. అందుకే ఇలాంటి పని చేస్తున్నావు. నీ నోరు చాలా చిన్నదని తెలుసుకో . దానిలో పట్టేది గుక్కెడు నీళ్ళు మాత్రమే. అలా కొంచెం కొంచెం నీళ్ళు పోస్తే ఆ మంటలు ఎప్పటికి ఆరేది" అని నవ్వాయి.

వెంటనే పిచ్చుక "మీరు రామాయణం కథ వినలేదా? లంకలో ఉన్న సీతకోసం రాముడు సముద్రంపైన వారధి కట్టేటప్పుడు ఉడుత చేసిన సాయం ఇప్పటికీ అందరూ కథలుకథలుగా చెప్పుకుంటారు కదా. అలాగే నేను చేసేది కూడా"అని బదులిచ్చింది.

'రామాయణం కథ తెలిసినదానివి,'ఉడుతకేల ఊర్లో పెత్తనం', 'ఉడుత ' ఊపులకు చింతకాయలు రాలవు' అనే సామెతలు వినలేదా?" అని మిగిలిన పక్షులు ఎదురు ప్రశ్న వేశాయి.

"ఏమోనమ్మా..., నా ప్రయత్నం నేను చేస్తాను, ప్రయత్నమే చేయకుంటే ఫలితాలు రావు కదా! జరిగేది జరుగుతుంది!" అని ఆ పిచ్చుక తన పని తను చేసుకు పోసాగింది.

మంటలు మరింత వ్యాపించి పెద్దపెద్ద గాలులు వీచసాగాయి. చిన్నగా పక్షులున్న గుట్టలోని చెట్లకు కూడా సెగ తగలసాగింది. పక్షులలో ప్రాణ భయం మొదలయ్యింది.

గుట్ట కింద కున్న గ్రామస్తులు అగ్గిమంటలను చూశారు. పరుగులు తీస్తూ వచ్చారు. తలా ఒక చేయి వేశారు. మంటలను ఆర్పారు.

మరుసటిరోజు ఉదయం పక్షులన్నీ చేరి పిచ్చుకను సన్మానం చేశాయి."మా ప్రాణాల్ని కాపాడావు. ప్రయత్నిస్తే పోయేదేమీ లేదని తెలుసుకున్నాము. ఇకపై మేము ఎదురైన ఆపదల్ని చూస్తూ ఊరుకోము, ఏదో ఒక ప్రయత్నం చేస్తాము" అని ప్రమాణం చేశాయి.

ఆనందంతో పిచ్చుక ఉడుత లాగా ఊగింది. మిగిలిన పక్షులన్నీ పిచ్చుకతో చేరి నాట్యం చేశాయి.

– **ఆర్.సి.కృష్ణస్వామి రాజు,** తిరుపతి, 93936 62821









www.tlm4all.com


# బొమ్మను చూసి కథ రాసేద్దాం

హాయ్ ఫ్రెండ్స్.. ఇక్కడ కొన్ని కథా చిత్రాలు ఉన్నాయి. వాటిని చూసి కథ అల్లుదామా...
కథతో పాటు మీ ఫోటో, చిరునామా పంపండి. బాగున్న వాటిని ప్రచురిస్తాం.

Samagra Shiksha, Andhra Pradesh.
K.B.C ZillaParishad High School (Boys) Premises, High School Road, Patamata, Vijayawada - 520 010. A.P.
Whatsapp : 8712652298, mail: manabadimagazine@gmail.com

सम्ग्र शिक्षा
Samagra Shiksha
సమగ్ర శిక్షా

Pratham





www.tlm4all.com


# బొమ్మ గీశానోచ్!




– **ఎల్. అశ్వీత సాయి రోషిణి శ్రీ**, 8వ తరగతి,
జవహర్ విద్యాలయం, అశ్వారావుపేట, కొత్తగూడెం, తెలంగాణా



**మద్దాల.భరణ్ బసు**, 9వ తరగతి, Z.P హైస్కూల్
గొంతువానిపాలెం, కిమ్ముూరు గ్రామం,
అల్లూరి సీతారామరాజు జిల్లా




– **బి.అంకిత,** 4వ తరగతి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
చిరుమామిడి, ఆస్పరి మండలం, కర్నూలు జిల్లా



– **ఆర్.ధన్వంత్,** 1వ తరగతి
శ్రీవెంకటేశ్వర ప్రాథమిక పాఠశాల, తిరుపతి

*15 పేజీ తరువాత*

ఈ కాలుష్యానికి కారణం అవుతున్నది. యునిసెఫ్ నిపుణులు, అక్కడి సమాజము, ప్రభుత్వము, విద్యా సంస్థలు, ప్రైవేటు రంగ సంస్థలు... సంయుక్తంగా 'గెర్' అని పిలువబడే మంగోలియన్ సాంప్రదాయ గృహాలను నిర్మించారు. బొగ్గు వినియోగం తగ్గించి ... వాయుకాలుష్యం నియంత్రించగలిగే ఈ ఇళ్ళను '21 వ శతాబ్దపు గెర్' లని పిలుస్తున్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి వినియోగించడానికి వీలైన నూతన పద్ధతులను కనుగొనే ప్రయత్నంలో కూడా మేము ఉన్నాం. దానివల్ల హానికరమైన చెత్త తగ్గిపోతుంది. Conceptos Plasticos అనే కొలంబియన్ సామాజిక సంస్థ ... PVC మినహాయించి ... మిగతా వ్యర్థ ప్లాస్టిక్ తో ... ఇటుకలు చేసే విధానాన్ని అభివృద్ధి చేసింది. ప్రస్తుతం వాడుకలో ఉన్న ఇటుకలకన్నా ఇవి తక్కువ ఖర్చుతో తయారవుతున్నాయి. తేలికగా, దృఢంగా ఉండే ఈ ఇటుకలను క్లాస్ రూములు కట్టడానికి వినియోగిస్తున్నారు. ఆఫ్రికాలో ఆ విధమైనమొట్టమొదటి క్లాస్ రూమ్ కొద్ది వారాల్లో నిర్మించబడింది. నిర్మించడానికి సాధారణంగా అవసరమయ్యే ఖర్చు 30 శాతానికి తగ్గిపోయింది. ఈ విధమైన ఆవిష్కరణలు... ప్లాస్టిక్ వ్యర్థాల సవాలును ఎదుర్కోవడమే కాకుండా ... ఒకవైపు బాలల విద్యా హక్కుల పరిరక్షణకు అవసరమైన స్కూళ్ళను నిర్మించడానికి ... మరోవైపు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అక్కడి ప్రజాసమూహాన్ని సమాయత్తం చేయడానికి తోడ్పడుతున్నాయి.


– **హేన్రియేట్ హెచ్. ఫోర్**, యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

అనువాదం: **చింతకుంట్ల సంపత్ రెడ్డి**



www.tlm4all.com

# బాలయ్య మార్పు



శిరికిపాలెం పాఠశాలలో చదివే రవి, రాజేశ్ లు మంచి స్నేహితులు. చదువులోనే కాక ఆట పాటల్లో కూడా పోటాపోటీగా వుండేవారు. ఒకసారి రవిది పైచేయైతే మరొకసారి రాజేశ్ ది పైచేయిగా వుండేది. తొమ్మిదో తరగతి లోకి వచ్చేక రానురానూ రవి చదువు తగ్గసాగింది. ఒక్కో యూనిట్ పరీక్ష లో క్రమ క్రమంగా మార్కులు తగ్గిపోతూ ఆఖరికి హాఫ్ ఇయర్లీ నాటికి పాస్ మార్కులు కూడా రావడం మానేశాయి. రాజేశ్ మాత్రం తన స్థానం ఎప్పుడూ కోల్పోకుండా టాపర్ గానే వున్నాడు. రవి చాలా కుంగిపోయాడు. తనెందుకు చదవలేక పోతున్నాడో అర్థం కాలేదు. చదివినా జ్ఞాపకం ఎందుకు ఉండడం లేదోననీ చాలా దుఃఖ పడుతూ వుండేవాడు. వాళ్ళ క్లాస్ టీచర్ మోహన్ మాస్టారు వాడి గురించి వాళ్ళ పేరెంట్స్‌తో మాట్లాడితే ఈ మధ్య మొబైల్ ఎక్కువ చూస్తున్నట్టు తెలిసింది. రవి వెనుక బాటుతనానికి అదే కారణమని గ్రహించి, రవినెలాగైనా దారిలో పెట్టాలనుకున్నారు మాస్టారు.

ఒకరోజు రవి చూస్తూ వుండగా ఒక తుప్పు పట్టిన చాకుతో ఆపిల్ పండు కోయసాగారు. అది ఎంతకీ తెగకపోవడం రవి గమనించి ఒక్క పరుగున మాస్టారి వద్దకెళ్ళి, "సార్! ఆ చాకు తుప్పు పట్టి మొద్దుబారి పోయింది సార్! దానితో తెగదండీ. ఉండండి సార్! అంటూ సైన్సు టీచర్ లలిత మేడమ్ నడిగి ఒకచాకుతెచ్చి సార్ కిచ్చేడు. ఇది చూడండి సార్! ఎంతదారుగావుందో! దీనితో కొయ్యండి ఒక్కసారికే తెగిపోతుంది అన్నాడు. మాస్టారు రవి కేసి చూస్తూ.. నేనూ, ఆవిడా ఒకసారే కొన్నాముగా! అన్నారు. ఆమాటకి రవి నవ్వి ఒకసారే కొన్నా మేడమ్ రోజూ వాడుతారు, మళ్ళా తుడిచి నూనె రాసి దాచుతారు. మీరెప్పుడూ వాడరు. అది తుప్పు పట్టి మొద్దుబారి పోయింది సార్! అన్నాడు.

మాస్టారు ఆహా! అంటూ ఆశ్చర్యంగా రవిని చూసి చిన్న కవిత చెప్పారిలా రవీ!

ఇనపచాకుతో రోజూ
ఏదైనా తరుగుతూంటె
దారుబాగ మెరుస్తుంది
వేలు పెడితె తెగుతుంది.



అదేచాకునార్నెల్లు
అటకమీద పారేస్తే
తుప్పుపట్టి మొద్దుబారి
తునాతునకలౌతుంది

మెదడు కూడా చాకె సుమి
రోజూ పని చెప్పకుంటె
చెత్తనంతపోగుచేసి
చేతకానిదౌతుంది.

నిరంతరం జ్ఞాన మనే
కందెననే అందిస్తే
అజ్ఞానపుతుప్పు తొలగి
అద్భుతాలు చేస్తుంది.

కవిత విన్న రవి స్వంతంగా తెలివైన వాడవడం చేత మాస్టారి అంతరార్థాన్ని గ్రహించాడు.వెంటనే మాస్టారి రెండు చేతులూ పట్టుకుని కంటతడి పెడతూ ఇలా అన్నాడు.

సార్! నా తప్పు తెలిసింది. ఇంతకాలం చాకు లాంటి నా మెదడుకు మొబైల్ లోని చెత్తనంతా ఎక్కించి మొద్దుబారించేను.రాజేశ్ తన మెదడుకు జ్ఞానాన్ని అందిస్తూ, మేడమ్ గారి చాకులా దారుగా వుంచుకున్నాడు.

బుద్ధి వచ్చింది సార్! మళ్ళీ నా మెదడుకి పదును పెడతాను. ఆ..పదును పెడతాను. అంటూ అక్కడినుండి వెళ్ళి పోయాడు.తన ఉపాయం ఫలించి నందుకు సంతోషించిన మోహన్ మాస్టారు తృప్తిగా ఇంటికి చేరారు. అదిమొదలు రవి మొబైల్ లో చెత్త చూడడం మానేసి,చదువుకోసమే వినియోగిస్తూ ఏన్యువల్ పరీక్షలనాటికి మరలా రాజేశ్ కి పోటీగా నిలిచాడు.

– ***దశిక జగన్మోహన్ బాబు***, *టీచర్,*
*అలమండ, విజయనగరం జిల్లా*
*94408 72142*



www.tlm4all.com

# కీర్తి చక్ర
# మన
# రాంగోపాల్ నాయుడు



**పి**ల్లలు ధైర్య సాహసాల గురించి మీరు ఎన్నో కథలు విని ఉంటారు. దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి కీర్తిచక్రగా నిలిచిన మన మల్లా రాంగోపాల్ నాయుడు విజయ గాథ ఇది ..


విధి నిర్వహణలో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఆరుగురు సైనికులకు రాష్ట్రపతి దౌపదీ ముర్ము 'కీర్తిచక్ర' పురస్కారాలు అందజేశారు. ఇందులో మన తెలుగు యువ మేజర్ ఉండటం మన అందరికీ గర్వకారణం.

పోరాటం, తెగువ, దేశభక్తికి వరించిన ఈ పురస్కారంలో మరో గొప్ప విశేషం ఉంది.. అదేంటో తెలుసా?

కీర్తి చక్ర పురస్కారం అందుకున్న తొలి తెలుగు జవాన్ శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంటకు చెందిన మేజర్ మల్లా రాంగోపాల్నాయుడు

ధైర్యసాహసాలకు దక్కిన పురస్కారం 2023 అక్టోబర్ 26న ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నిస్తున్నారని సమాచారం రాగా జమ్మూలోని కుప్వారా జిల్లాలో తోటి సైనికులతో కలిసి రాంగోపాల్ నాయుడు సోదాలు ప్రారంభించారు. అనంతరం ఇళ్లలో నక్కిన ఐదుగురు ఉగ్రవాదుల్లో ముగ్గురిని పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో మన నాయుడు కాల్చి చంపారు.

మరొక ఉగ్రవాది తప్పించుకున్నాడు. అతని కోసం వెతుకుతుండగా రాంగోపాల్ నాయుడు బృందంపై ఆ ఉగ్రవాది గ్రెనేడ్ విసిరాడు. దాని నుంచి చాకచక్యంగా తప్పించుకుని అతడిని ముట్టుబెట్టి ఆపరేషన్ ముగించారు. రాంగోపాల్ చూపిన ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ కీర్తిచక్ర పురస్కారాన్ని అందజేశారు.




మన దేశ భద్రతకు ముప్పుగా పరిణమించిన ఉగ్రవాదులను మట్టు పెట్టడమే కాకుండా, ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న బృందాన్ని కంటికి రెప్పలా కాపాడిన మన మల్లా రాంగోపాల్ నాయుడికి కీర్తి చక్ర పురస్కారం అందుకున్న సందర్భంగా సీఎం చంద్రబాబు గారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

ధైర్య సాహసాలతో శ్రీకాకుళం జిల్లా కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేసిన మేజర్ మల్లా రామ్ గోపాల్ నాయుడిని, కుటుంబ సభ్యులను సమగ్ర శిక్ష పథక రాష్ట్ర సంచాలకులు బి శ్రీనివాసరావు సత్కరించారు.

– ***అమలాపురపు దుర్గాప్రసాద్,*** జర్నలిస్ట్







ఇలాంటి ప్రముఖ వ్యక్తుల గురించి సహపాఠ్య కార్యక్రమమైన **'వీర్ గాథ'** ద్వారా విద్యార్థులందరికీ తెలియచేయడం మన కర్తవ్యం



www.tlm4all.com




Published by the **State Project Director**, Samagra Shiksha, Andhra Pradesh.
K.B.C ZillaParishad High School (Boys) Premises, High School Road, Patamata, Vijayawada - 520 010. A.P.
For mail: manabadimagazine@gmail.com
Present : **B.Srinivasa Rao,** I.A.S., Printed by : **M/s. Lakshmi Vignesh Printers,** Guntur